




# అంటారా!

ప్రకృతినంతా పాటచేసీ
పగలు రాత్రి కలలు చేసీ
పతితవనితకు పరువునిచ్చి
కుట్రచేసే కట్టుమనిషిని
కవివి యంటారా!

మనసులోని మాట మార్చి
మంచి మాటల మాయచేసీ
పరువుకోసం ప్రాకులాడీ
మభ్యచేసే మత్తుమనిషిని
మంత్రి యంటారా!

రాతిముక్కకు రంగువేసీ
పిండిబొమ్మకు రూపమిచ్చి
మట్టిబొమ్మకు జీవమిచ్చి
మరులు గొల్పే మాయమనిషిని
శిల్పియంటారా!

ఉన్నమాటల కప్పిపుచ్చి
ఉత్తమాటల గట్టిచేసీ
లేనిపోని కతలు చెప్పి
గొప్పచేసే కల్లమనిషినో
మనిషియంటారా!

ఉత్తగొప్పల కాశపడక
ఉన్నకుళ్ళుని బయటపెట్టి
మనసులోని మాటచెప్పే
పాపమెరుగని పేదవానికి
పిచ్చియంటారా!

పి.శ్రీదేవి